RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్
దినపత్రిక

వరంగల్ | ఆదివారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 71 | ఫిబ్రవరి 2, 2025 | వెల : రూ.3-00

www.vedhanews.in

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా..ఇంత కాలం మేము ప్రచురించిన కథనాలే అందుకు ఉదాహరణ..
నిజమైన, నిఖార్సైన జర్నలిజానికి వేదికగా నిలుస్తున్న 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో నిజాలు రాసి నిఖార్సైన జర్నలిస్టుగా రాణించాలనుకునే వారికి ఇదే మా ఆహ్వానం..

9701923260, 9701920379




- రాజకీయ యుద్ధభేరికి సర్వం సిద్ధం
- హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో భారీ ఎత్తున ఏర్పాట్లు
- ఇంటికి ఇద్దరు చొప్పున రావాలని పిలుపు.. గర్జిస్తున్న బీసీలు
- రాష్ట్రం నలుమూలల నుంచి తరలిరానున్న ప్రజలు.. అన్ని దారులూ వరంగల్ వైపు





**వేద న్యూస్, వరంగల్:**

'స్థానికం' నుంచి మొదలుకుని ఎమ్మెల్యే, ఎంపీ సీట్ల వరకు అన్ని చోట్ల బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాలనే నినాదం తో బీసీలు గర్జిస్తున్నారు. దాంతో పాటు బీసీ నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రద్దును డిమాండ్ చేస్తున్నారు. బీసీల రక్షణకు చట్టంతో పాటు పలు డిమాండ్ల సాధనకు పోరుబాట పడుతున్నారు. అందులో భాగం గానే ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు హనుమకొండలోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో 'బీసీ రాజకీయ యుద్ధభేరి' నిర్వహించనున్నారు. ఇందుకు సర్వం సిద్ధం అయింది. రాజకీయ అధికారమే ధ్యేయంగా బీసీలు కదం తొక్కుతున్నారు.

రాష్ట్రం నలుమూలల నుంచి బీసీలు అధిక సంఖ్యలో.. ఇంటికి ఇద్దరు చొప్పున తరలిరావాలనే పిలుపు మేరకు భారీ ఏర్పాట్లు చేశారు.

బీసీ లీడర్లందరూ సభకు హాజరయ్యేలా స్టేజీని పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. బీసీలంతా తాము ఒకే తాటిపైకి వచ్చామంటూ ప్రకటిస్తున్న నేపథ్యంలో తెలంగాణే కాదు యావత్ భారతదేశంలో ఓ విప్లవం రాబోతున్నట్టుగా భావిస్తున్నారు.

బీసీ రాజకీయ యుద్ధభేరి సభపై వివిధ రాజకీయ పార్టీలతో పాటు నేషనల్ మీడియా సైతం స్పెషల్‌గా ఫుల్ ఫోకస్ పెట్టింది. బీసీల్లో వచ్చిన చైతన్యంపై స్పెషల్ కవరేజీకి ప్లాన్ చేస్తున్నట్టు స్పష్టమవుతోంది.

## ఎక్కడున్నావు.. అమ్మా..?



- మహిళ అదృశ్యమై 53 రోజులు
- తల్లి కోసం పిల్లల ఎదురుచూపులు
- సోషల్ మీడియా వేదికగా తల్లిని వెతికి పెట్టాలని అభ్యర్థన
- పోలీసులు త్వరగా వెతికిపెట్టాలని బంధువుల వేడుకోలు

**వేద న్యూస్, ఫోకస్ టీమ్ :**

పెద్దా చిన్నా అనే తేడా లేకుండా ఎవరైనా సరే.. అమ్మ ఒక్క నిమిషం కనపించకపోతేనే అల్లాడిపోతుంటారు. ముఖ్యంగా చిన్నారులైతే తల్లినే తమకు కనిపించే దైవంగా భావిస్తుంటారు. తమను నవమాసాలు మోసి.. కని పెంచే.. తల్లిని చూసి మురిసిపోతూ.. అర క్షణం కూడా తల్లిని విడిచిపెట్టలేరు. తమ మాతృమూర్తితో హాయిగా సమయాన్ని గడిపేస్తుంటారు. అమ్మ.. క్షణం కాదు అర క్షణం కనిపించకపోయినా ఉక్కిరిబిక్కిరి అవుతుంటారు. అలాంటిది తమ మాతృమూర్తి అదృశ్యమయి రోజులు గడుస్తుండటంతో ఆమె కోసం ఇద్దరు పిల్లలు 53 రోజులుగా బిక్కుబిక్కుమంటూ ఎదురుచూస్తున్నారు. ఎదురుచూపులతో రోజులను అతికష్టంగా వెల్లదీస్తున్నారు.

బాధితుల వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల పరిధిలోని ఉప్పల్వాయి గ్రామానికి చెందిన సాకలి శ్యామల డిసెంబర్ 8, 2024న అదృశ్యమైంది. దీనిపై రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో బంధువులు ఫిర్యాదు చేశారు. సదరు మహిళ మిస్సింగ్‌పై పోలీసులను ఆరా తీయగా, వెతికిపెడుతాం అని చెప్తున్నారు తప్ప సరైన రీతిలో స్పందించడం లేదని బంధువులు ఆరోపిస్తున్నారు. మాతృమూర్తి కోసం ఆమె కూతురు, కుమారుడు అల్లాడిపోతున్నారని, ఎదురుచూపులతో కాలం వెల్లదీస్తున్నారని వివరిస్తున్నారు. తమ తల్లి లేదని చిన్నారులు కంటతడి పెడుతుండటం చూస్తే.. గుండె తరుక్కుపోతోందని వెల్లడిస్తున్నారు. సదరు మహిళ ఎక్కడైనా కనబడితే 63005 56787 నంబర్‌కు లేదా రామారెడ్డి పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.

### ఖాకీలు దృష్టి సారించాలని విజ్ఞప్తి

ఖాకీలు కఠినంగా కరుకుదనంతో వ్యవహరించకుండా.. కరుణతో మానవతా దృక్పథంతో తమ విధులు నిర్వర్తించాలని అభ్యర్థిస్తున్నారు. పోలీసులు తమ విధులను నిబద్ధతతో నిర్వర్తించి.. మహిళ జాడ కనిపెడితే పోలీస్ డిపార్ట్‌మెంట్ పట్ల నమ్మకం పెరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. డిసెంబర్ 8, 2024న మహిళ అదృశ్యం విషయమై బాధితులు కంప్లయింట్ చేశారు. మరునాడు డిసెంబర్ 9, 2024న రామారెడ్డి పీఎస్‌కు వెళితే.. 'మిస్సింగ్ అయిన మహిళ మానసిక స్థితి ఎలాగూ బాగోలేదు కదా వస్తుంది వెళ్లండి అంటూ చెప్పారని బంధువులు ఆరోపిస్తున్నారు. నెల దాటి రోజులు గడుస్తున్నా ఖాకీలు ఇంకా వెతికిపెట్టడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామారెడ్డి పీఎస్ ఎస్‌హెచ్‌వో ఈ మిస్సింగ్ కేసు విషయమై దృష్టి సారించి పిల్లలు తల్లి కోసం పడుతున్న వేదనను చూసి అర్థం చేసుకోని, సహృదయంతో స్పందించాలని కోరుతున్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా..

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వేద న్యూస్, శాయంపేట :**

భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో జరిగిన భక్త మార్కండేయ స్వామి వారి జయంతి వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ ప్రధాన అర్చకులు మార్త రాజ్ కుమార్, అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మార్కండేయ స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతుగా సహకారం ఉంటుందని అన్నారు. అనంతరం వాహనంపై మార్కండేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని శాయంపేట వీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మిమిమం వేజ్ బోర్డు మెంబర్ బసని చంద్ర ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులుకందగట్ల రవి, పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, చింతల రవిపాల్, చిందం రవి, దుబాయ్ శ్రీ కృష్ణమూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మధ్య తరగతికి అనుకూలమైన బడ్జెట్

- ఐసిఏఐ వరంగల్ చైర్మన్ భగవాన్ దాస్



**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి ప్రధాని మోదీ గుండెల్లో ఎప్పుడూ ఉంటారు అనడానికి మరోసారి ఈ బడ్జెట్‌తో నిరూపితమయిందని ఐసిఏఐ వరంగల్ చైర్మన్ బ్రాంచ్ భగవాన్ దాస్ అన్నారు. మధ్యతరగతి వారికి, ఉద్యోగులకు ఇన్ కమ్ టాక్స్ పరిధిని రూ.12 లక్షలకు పెంచడం చాలా సొంతోషకరమన్నారు. స్వయం ఉపాధి పొందే యువతకు అవకాశాల్ని పెంచుతూ ఎంఎస్ఎంఈ చిన్న పరిశ్రమలకు రుణ పరిమితిని పెంచి వారికి చేయూతను ఇచ్చిన బడ్జెట్ అని తెలిపారు. ఆర్థిక రంగాల అభివృద్ధి కోసం ఈ బడ్జెట్ నీ రూపొందించి అందరికీ అనుకూలంగా ఉండే విధంగా బడ్జెట్ ని పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ఫైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్ దేశంలోని అన్ని వర్గాల వారికి న్యాయం చేశారని ఐసిఏఐ వరంగల్ చైర్మన్ బ్రాంచ్ భగవాన్ దాస్ తెలిపారు.

## జాతీయస్థాయిలో నంబర్‌వన్‌గా నిలవాలి : డీజీపీ

**వేద న్యూస్, కరీంనగర్ :**

జాతీయస్థాయి పోలీస్‌క్రీడల్లో రాష్ట్రజట్లు నంబర్‌వన్ గా నిలవాలని డీజీపీ డాక్టర్ జితేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్‌పరేడ్ మైదానంలో కరీంనగర్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఐదురోజులుగా నిర్వహిస్తు న్న మూడవ రాష్ట్రస్థాయి పోలీస్‌క్రీడలు శనివారం ముగిశాయి. ఈముగింపు కార్యక్రమానికి డీజీపీ జితేం దర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టగ్‌ఆఫ్‌వార్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. మ్యాచ్ అనంతరం క్రీడాకారుల నుంచి గౌరవవందనాన్ని స్వీకరించారు. అనంతరం వివిధపోటీల్లో విజేతల జట్లకు చాంపియ న్‌షిప్ ట్రోఫీలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే క్రీడాస్ఫూ ర్తిని కలిగిఉండాలన్నారు. క్రీడాకారులకు గెలుపు ముఖ్యంకాదనిపోటీల్లో పాల్గొనడమే ముఖ్య మన్నారు. పోలీస్ క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతి భను వెలికితీసేందుకు ప్రతిసంవత్సరం రాష్ట్ర స్థాయి పోలీస్‌క్రీడలను నిర్వహిస్తామన్నారు. ఈసందర్భంగా పోటీలను ఎంతో వ్యయప్రయా సలకు ఓర్చి నిర్వహించిన సీపీ అభిషేక్ మొహంతిని అభినందించారు. మల్టీజోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయస్థాయిలో ప్రతిభ చాటాలన్నారు. ఐజీ స్పోర్ట్స్ రమేష్‌రెడ్డి మాట్లా డుతూ నిత్యజీవితంలో క్రీడలను ఒకభాగంగా చేసుకొని ఆరోగ్యవంతులుగా ఎదగాలన్నారు.

## 161 చిన్నారులకు విముక్తి

- చిన్నారులతో వెట్టి చాకిరీ చేయిస్తే కఠిన చర్యలు తప్పవు
- సీపీ అంబర్ కిషోర్ ఝూ



**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**

ఆపరేషన్ స్మైల్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 161 చిన్నరులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. గత నెల జనవరి నుండి నెలాకరు వరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖ తో కలిసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో బాల కార్మికులు, బడి మానేసిన 161 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించడం జరిగిందన్నారు. ఇందులో 137 మంది బాలలు, 24మంది బాలికలు వున్నారు. బాలల సంరక్షణ గృహానికి తరలించిన వారిలో తెలంగాణకు చెందిన 92, ఇతర రాష్ట్రాలకు 69మంది చిన్నారులు ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీల్లో చిన్నారులచే పనులు చేయించుకుంటున్నా ఏడుగురు షాపు యజమానులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఉత్తరప్రదేశ్ చెందిన బాలికను దర్పణ్ యాప్ ద్వారా గుర్తించి బాలికను తల్లిదండ్రులకు అప్పగించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై బాలల న్యాయ చట్టం అనుసరించి చిన్నారులను పనిలో పెట్టుకున్న యాజమాన్యంకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, 50వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# వైకాపా, టిడిపి దొందూ దొందే

## - ఏపీసిసీ మాజీ అధ్యక్షులు శైలజనాథ్

రాయచోటి : రాష్ట్రంలో పాలన పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని ఏపీసీసీ మాజీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ధ్వజమెత్తారు. వేంపల్లిలో డాక్టర్ సాకే శైలజానాథ్, డాక్టర్ ఎన్. తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారువైకాపా, టిడిపి దొందూ దొందే అన్నారు.జగన్ అరచేతిలో వైకుంఠం చూపిస్తే, చంద్రబాబు కైలాసం చూపిస్తున్నాడని ఎద్దేవా చేసారు వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, మద్య, జూద, డ్రగ్, గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా తయారు చేసి వెళ్లి పోయింది ప్రస్తుతం టిడిపి కూటమి పాలన అంత కంటే అధ్వానంగా తయారైందన్నారుటిడిపి బారా - బెత్తెడు పార్టీగా తయారు కావడం శోచనీయం అన్నారు నిరుద్యోగ భృతి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ లకు యాభై ఏళ్లకే పెన్షన్ తదితర సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామని, అదనపు పన్నుల, చార్జీల భారం మోపమని, అధికంగా అప్పులు చేయమని టిడిపి కూటమి పార్టీలు ఎన్నికలకు ముందు బారెడు హామీలు ఇచ్చాయి అధికారంలోకి వచ్చాక బెత్తెడు హామీలు కూడా అమలు చేయలేదురాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారి పోయిందని, గాడిలో పెట్టేందుకు కొంత సమయం పడుతుందని, అంత వరకు సంక్షేమ పథకాలు అమలు చేయలేమని, ప్రజల పై పన్నుల భారం తప్పదని, ముఖ్యమంత్రి చావు కబురు చల్లగా చెప్పడం దురదృష్టకరమని మండిపడ్డారుఇది ఖచ్చితంగా నమ్మక ద్రోహం అన్నారుఇచ్చిన హామీలను తప్పక అమలు చేయాలని, తప్పించు కోవడం కుదరదని అన్నారుఆగట్టున ఉంటావా నాగన్న.. ఈ గట్టున ఉంటావా అన్నట్లు హామీలు అమలు చేయడమా లేక పదవి నుండి దిగి పోవడమా తేల్చుకోవాలని సవాల్ విసిరారు మీడియా సమావేశంలో పులివెందుల నియోజకవర్గం సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి, అనంతపురం మాజీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, సుబ్రమణ్యం, రామకృష్ణ, తిరుపాల్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, వేమయ్య, వేమా నాగరాజ, వెంకటేష్, రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు

# గోవర్ధనగిరి గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో విషాదం

హుస్నాబాద్ : సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది రోజు మాదిరిగానే మహాత్మా గాంధీ జాతీయ హామీ పథకంలో భాగంగా తల్లి.. కూతురు కూలి పనికి వెళ్లారు. మట్టిని తవ్వుతున్న క్రమంలో పైన ఉన్న పెద్ద పెద్ద బండ రాళ్లు తల్లి కూతురు పై పడిపోయాయి, ఈ దుర్ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి.ఈ సంఘటన సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో చోటు చేసుకుంది, మృతులు తల్లి సరోజ, కూతురు మమత గా గుర్తించారు. గాయపడి న వారిని చికిత్స అందించేందుకు సమీపం లోని ఆసుపత్రికి తరలిం చారు.

# విశాఖ పర్యటనలో కేంద్రమంత్రులు బిజీబిజీ

విశాఖపట్నం : విశాఖలో స్టీల్ ప్లాంట్ పర్యటనలో కేంద్ర మంత్రి హెచ్డీ కుమార స్వామి బిజీబిజీగా గడిపారు. ఆయనతో పాటు.. ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా.. ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో ప్లాంట్ వాస్తవ పరిస్థితులపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. స్టీల్ ఎగ్జిక్యూటివ్, ఎస్.ఎస్.టీ. అసోసియేషన్, కార్మిక సంఘాలతో కూడా సమావేశం అయ్యారు. జీతాల బకాయిలు, స్టీల్ ప్లాంట్ ఇబ్బందులు పరిష్కరించాలని కేంద్రమంత్రి కుమార స్వామిని కార్మిక సంఘాలు కోరారు. ఈ సందర్భంగా ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ.. ప్లాంట్ ఇబ్బందులు, సమస్యలపై తనకు అవగాహన ఉందని అన్నారు. జీతాలు అందక ఇబ్బంది పడుతున్నారని తెలుసు.. ఇంకో మూడు నెలలపాటు జీతాలకు ఇబ్బంది ఉంటుందని తెలిపారు. కార్మికులు సహకరించాలి.. ప్లాంట్ ను కాపాడే ప్రయత్నం చేస్తున్నా మని భూపతి రాజు శ్రీనివాస్ వర్మ తెలిపారు.

# పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

డుంబ్రిగూడ : గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గసభ సర్పంచ్ పాంగి. సునీత అన్నారు. మండలంలోని గసభ పంచాయితీ లోగిలి, మొర్రిగూడ, గ్రామాలలో పశు వైద్యాధికారిని రాజశ్రీ ఆధ్వర్యంలో బుధవారం పశువు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మాట్లాడుతూ పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లు పెంచుకోవడం వలన ఎంతో ఆర్థిక అభివృద్ధికి దోహదం పడుతుందని ఆమె చెప్పారు. పశువు సంరక్షణ చర్యలు తగిన సమయంలో పాటించాలని ఆమె చెప్పారు. అనంతరం పశువులకు, గొర్రెలకు, మేకలకు టీకలు వైద్య సిబ్బంది వేసి మందు మాకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గసభ మాజీ సర్పంచ్ సురేష్, వార్డు మెంబర్ సత్యనారాయణ, వెటర్నరీ అసిస్టెంట్ అప్పారావు, శుభ పంచాయతీ వెటర్నరీ అసిస్టెంట్ శెట్టి. సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

# మీద పడ్డ బండరాళ్లు... తల్లి, కూతురు దుర్మరణం

మెదక్ : సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బతకడానికి కూలిపనులకు పోతే.. బతుకే లేకుండా పోయింది. బండరాళ్లు మీద పడి తల్లీకూతురు ప్రాణాలు కోల్పోయారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరిలో విషాదం జరిగింది. ఉపాధి హామీ పనులు చేస్తుండగా బండరాళు మీద పడి ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందారు. మరో ఐదుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను హుటుహుటీన సమీప ఆసుపత్రికి తరలించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న సమయంలో ఒక్కసారిగా బండరాళ్లు మీద పడడంతో కందారపు సరోజన.. ఆమె కుమార్తె మమత అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు సహాయకచర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న మృతదేహాలను జేసీబీ సాయంతో వెలికి తీశారు. ఒకే కుటుంబానికి చెందిన తల్లీకూతుళ్ల మృతితో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఇంటర్ పరీక్షలు యధాతధం

విజయవాడ : రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యలో ప్రతిపాదిత సంస్కరణలపై వచ్చిన సూచనల మేరకు ఇంటర్ ఫస్ట్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు రద్దు చేయాలని ఇంటర్ బోర్డు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ విధానం వచ్చే ఏడాది నుంచి అమలు చేయనున్నట్లు ఇంటర్ బోర్డు గతంలో పలుమార్లు చెప్పింది. అయితే ఈ నిర్ణయంపై ఇంటర్ బోర్డు యూటర్న్ తీసుకున్నట్లు తెలుస్తుంది. జాతీయ విద్య పరిశోధన, శిక్షణ మండలి (ఎన్సీఈఆర్టీ) సిలబస్ అమలు, పరీక్షల నిర్వహణ, అంతర్గత మార్కుల విధానం లాంటి పలు ప్రతిపాదనలను ఇటీవల ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రకటించింది.దీనిలో భాగంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు బదులుగా అంతర్గత పరీక్షల విధానం అమలు చేయాలని ఇంటర్ బోర్డు భావించింది. ఈ ప్రతిపాదనలపై జనవరి 26 వరకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించింది. ఈ సూచనల మేరకు ఇంటర్మీడియట్ మొదటి ఏడాది విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు యథాతథంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.పరీక్షలు నిర్వహించకపోతే విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టరని, దీంతో విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు తగ్గిపోతాయని లాంటి పలు సూచనలు వచ్చాయి. ఈ సూచనల మేరకు ఇంటర్ బోర్డు అంతర్గత మార్కుల విధానం ప్రతిపాదనలను విరమించుకోనుంది. ఎన్సీఈఆర్టీ సిలబస్ అమలు చేస్తూ ప్రస్తుతం ఉన్న విధానంలోనే ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. గణితంలో గతంలో మాదిరి ఏ, బీ పేపర్లు ఉండవు. రెండింటిని కలిపి ఒకే పేపర్గా ఇస్తారు. వృక్ష, జంతు శాస్త్రాలు కలిపి జీవశాస్త్రంగా ఒకే పేపర్ ఉంటుంది.

# క్యాడర్ కు అండగా పార్టీ

అనంతపురం : టీడీపీ అధినేత చంద్రబాబుకు, జగన్ కు మధ్య తేడా చాలా ఉంది. చంద్రబాబుకు ఎన్నికల్లో గట్టెక్కడం ఎలాగో తెలుసు. అలాగే జనాలను ఎన్నికల సమయంలో వాగ్దానాల ద్వారా తనకు అనుకూలంగా మలచుకునేందుకు అవకాశముంది. అదే క్యాడర్ విషయంలో మాత్రం అది కుదరని పని. తమ పార్టీ అధికారంలోకి వస్తే చాలు అని భావించి అన్నింటికీ తెగించి పార్టీ కార్యకర్తలు గెలుపు కోసం కృషి చేస్తారు. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టిగా నిలబడేది వాళ్లే. ఓటర్లను పోలింగ్ కేంద్రాలను తరలించేది వాళ్లే. అలాగే ప్రజలను చైతన్యవంతుల్ని చేయడంతో పాటు ప్రభుత్వంపై విమర్శలను తిప్పికొట్టడంలో క్యాడర్ ముందుంటుంది. అందుకే ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా అందుకు క్యాడర్ పాత్రను ఎవరూ కాదనలేరు. జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లు క్యాడర్ ను పట్టించుకోలేదు. పూర్తిగా సంక్షేమ పథకాలను మాత్రమే ఆయన అమలు చేయగలిగారు. అంతేకాదు వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో క్యాడర్ కనుమరుగై పోయింది. ప్రజలు కూడా పార్టీ క్యాడర్ ను పట్టించుకోలేదు. వారి మాటలకు గ్రామ స్థాయిలో విలువ లేకుండా పోయింది. గ్రామంలో జెండా పట్టుకుని తిరిగిన వాళ్లను జనం లెక్క చేయకపోవడం సహజంగా ఇగో దెబ్బతింటుంది. ప్రజలు పట్టించుకుంటే, నాయకత్వం తమకు బాధ్యతలు అప్పగిస్తే ఎప్పటికైనా లీడర్లుగా ఎదుగుతామని క్యాడర్ తెగించి పోరాడుతుంది. కానీ జగన్ చేసిన తప్పుతోనే మొన్నటి ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ క్యాడర్ దూరంగా ఉంది. వాలంటీర్లు ఉద్యోగులు కాబట్టి వారు సహజంగా పట్టించుకోలేదు కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే ఇప్పటి వరకూ వాలంటీర్లను అస్సలు పట్టించుకోలేదు. ఎన్నికలకు ముందు పదివేల రూపాయలు నెలకు గౌరవ వేతనం ఇస్తామని చెప్పిన చంద్రబాబు అసలు వారిని కొనసాగించే ఉద్దేశ్యంలో కూడా లేరు. ఆ వ్యవస్థ వల్ల ఉపయోగం లేదన్న భావనకు చంద్రబాబు వచ్చారు. అందించే పింఛన్లు ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా నెల మొదటి రోజే పంపిణీ చేస్తుండటంతో వాలంటరీ వ్యవస్థ గురించి కూడా జనం పెద్దగా పట్టించుకోవడం లేదు. పైగా టీడీపీ క్యాడర్ కు గ్రామ స్థాయి నుంచి పలుకుబడి పెరిగింది. వారి వద్దకు సిఫార్సుల కోసం వచ్చే వారి సంఖ్య పెరిగింది. దీంతో పాటు కోటి మంది సభ్యత్వాన్ని చేర్పించడంలోనూ క్యాడర్ సక్సెస్ అయిందనే చెప్పాలి.ఇక చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అలాగే ఉచిత ఇసుక ద్వారా క్యాడర్ లబ్ధిపొందుతుంది. మద్యం దుకాణాలను కైవసం చేసుకుని ఆర్థికంగా టీడీపీ క్యాడర్ ప్రయోజనం పొందుతుంది. మరొక వైపు రహదారి మరమ్మతు పనుల విషయంలోనూ క్యాడర్ కే ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనికి తోడు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ వస్తు?న్నారు. ఇలా జగన్ చేసిన తప్పులను చంద్రబాబు మాత్రం చేయడం లేదు. క్యాడర్ తనకు రక్షణ అని ఆయనకు తెలుసు. రేపటి ఎన్నికల్లోనూ గెలుపు సాధ్యంకావాలంటే వారిని కాపాడుకోవడమే మంచిదన్న చంద్రబాబుఆలోచన ఆయన అనుభవం నుంచి వచ్చిందే. అందుకే జగన్ అలా అయిపోయారు.. చంద్రబాబు ఇలా వ్యవహరిస్తున్నారు.

# జాతిపిత మహాత్మాగాంధీ జీవనం ప్రజలకు ఆదర్శం

మంథని : జాతిపిత మహాత్మాగాంధీ జీవనం ప్రజలకు ఆదర్శమని మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.గురువారం ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని గాంధీ చౌక్ లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి ఆయన వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు ఎరుకల ప్రవీణ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో గాంధీ పాత్ర ఎనలేనిదని కీర్తించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గాంధీ మార్గంలో నడుస్తూ మన అందరిని నడిపిస్తున్న గొప్ప నాయకుడు అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని గొడవలు చేయాలని చూసినా కూడా చట్ట ప్రకారం శాంతియుతంగా ముందుకు వెళ్లాలే తప్ప హింస మార్గంలో వెళ్లకూడదని చెప్తారన్నారు.సత్యం, అహింసలే ఆయుదాలుగా గాంధీ భారత స్వరాజ్య సంగ్రామ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికారన్నారు. బాపు మార్గాన్ని అనుసరిస్తూ నవభారత నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని అన్నారు.జాతిపిత గాంధీ వర్ధంతి సందర్భంగా శాంతి, అహింసా ఆశయాలను ప్రజల్లో పెంపొందించడానికి, వాటిని వ్యాప్తి చేయడానికి కృషి చేద్దాం అని అన్నారు. భారత స్వాతంత్ర్యోద్యమ మహనీయుడు, ఐహింస మార్గాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి, గాంధీ సత్యం, అహింస, ప్రేమ సందేశాన్ని అందించే బాపు జీవితం, సామరస్యపూర్వక సమాజ స్థాపనకు బాటలు వేస్తుంది అని కొనియడారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి కూడుదుల వెంకన్న,బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ,జిల్లా మీడియా ఇన్చార్జి ఆరేల్లీ కిరణ్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పర్శవేణ మోహన్,బీసీ సెల్ జిల్లా కార్యదర్శి మంథని సురేష్ , బీసీ సెల్ మండల అధ్యక్షులు ఐలి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి బుడిద రాజు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అర్థం సదానందం నాయకులు నాగుల రాజయ్య,లిషెట్టి రాజు,మంథని శ్రీనివాస్,జనగామ సడువలి,గొల్లపల్లి శ్రీనివాస్, పొనగంటి రమేష్,చంద్రు విజయ్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి ఫ్రస్టేషన్ బుగ్గకారు కోసమేనా?



నల్గొండ : కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి. ఆయనేం మాట్లాడినా ఆయన మాటలకు అర్థాలే వేరు అన్నట్లుగా ఉంటుంది సీన్. అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న రాజగోపాల్రెడ్డి.. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీ రాగం పాడుతున్నారు. పైగా సొంత ప్రభుత్వంపై సెటైర్లు వేస్తున్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే మంచిగుండే అని ప్రజలు అంటున్నారని మెచ్చుకుంటున్నారు.ప్రభుత్వ పథకాలకు పెట్టిన రూల్స్పై ఓపెన్గానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సదరు ఎమ్మెల్యే అసమ్మతి రాగం వెనుక ఆంతర్యం ఏంటన్నదే ఇప్పుడు రాజకీయవర్గాల్లో ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మంత్రివర్గంలో చోటు కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న ఈ ఎమ్మెల్యే..ఎంతకీ క్యాబినెట్ ఎక్స్ప్యాన్షన్ కాకపోవడంతో ఫ్రస్టేషన్లోనే అలా మాట్లాడి ఉంటారులే అని కాంగ్రెస్ నేతలు గుసగుసలు పెట్టుకుంటున్నారు.వ్యాఖ్యలు, ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేస్తూ పొలిటికల్ అట్రాక్షన్గా నిలిచే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈసారి ఏకంగా అధికారిక కార్యక్రమంలో, అందులోనూ ప్రజల సమక్షంలో బహిరంగంగానే సొంత ప్రభుత్వంపై సున్నతంగా విమర్శలు చేశారు. సంక్షేమ పథకాలు ప్రారంభించిన నేపథ్యంలో తన నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం మసీదు గూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.తమ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క పథకానికి కూడా సరిగ్గా న్యాయం చేయలేకపోతున్నామని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామాల్లో ప్రజలు తమ ప్రభుత్వాన్ని తిడుతున్నారని, కేసీఆర్ ప్రభుత్వమే బాగుండేదంటున్నారని సంచలన కామెంట్స్ చేశారు. గ్రామ సభల్లో కూడా జనాలు అధికారులను నిలదీశారని రాజగోపాల్ రెడ్డి..గుర్తు చేయడం మరింత చర్చనీయాంశమవుతోంది.రైతు బంధును 15వేలకు పెంచి ఇస్తామని..కూడా కొంత దుమ్మొ కొట్టామంటూ మరో సెటైర్ వేశారు రాజగోపాల్ రెడ్డి. దానికి కారణం మాత్రం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులంటూ కవరింగ్ చేసే ప్రయత్నం చేశారు. మరోవైపు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం గురించి, వాటికి పెట్టిన రూల్స్ గురించి కూడా ఎద్దేవా చేస్తూ మాట్లాడారు.రైతు కూలీలకు 12 వేలు ఇచ్చే స్కీమ్ కు రూల్స్ ఎందుకు పెట్టారో అర్థం కావట్లేదన్నారు రాజగోపాల్ రెడ్డి. చాలా మంది తమకు రుణమాఫీ కాలేదని, రైతు బంధు రాలేదని.. ప్రభుత్వాన్ని తిడుతున్నారని చెప్పారు. రుణమాఫీ చేసిన తర్వాత కూడా కేసీఆర్ పాలనే బాగుండే అని మెచ్చుకుంటున్నారని చెప్పుకొచ్చారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత ప్రభుత్వ పథకాలపై సెటైర్లు వేయడం..కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు మెచ్చుకుంటున్నారని చెప్పడం పొలిటికల్ హాట్ టాపిక్ అవుతోంది. కావాలనే అలా మాట్లాడారా? లేదంటే ఫ్లోలో మాట్లాడారో కానీ.. ప్రభుత్వ పథకాల పేర్లు కూడా అధికారులను అడిగి పలకటం, వివరాలు కూడా పదే పదే అడగటం, ప్రభుత్వ పెట్టిన నిబంధనలను వ్యతిరేకించటం ఆసక్తికరంగా మారింది. మంత్రి వర్గంలో చోటు కోసం ఎదురుచూస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి..కాంగ్రెస్ అధిష్టానం ఆ ఊసే ఎత్తకపోవడంతో ఫ్రస్టేషన్లో ఉండి అలా మాట్లాడుతున్నారన్న టాక్ వినిపిస్తోంది. మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు అవుతుందో..అయినా తనకు స్థానం దక్కుతుందో లేదోనన్న ఆందోళనలో ఉన్నారట ఆయన. అందుకే ప్రభుత్వంపై సెటైర్లు వేస్తూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పరోక్షంగా మెచ్చుకుంటున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.కొన్ని రోజులుగా రేవంత్ రెడ్డి క్యాబినెట్లో బెర్త్ కోసం ఎదురుచూస్తున్న కోమటిరెట్టి రాజగోపాల్ రెడ్డి..మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో వాస్తు మార్పులు కూడా చేపట్టారట. వాస్తు దోషం వల్లే తనకు రాజకీయంగా కలిసి రావడం లేదని భావిస్తున్న ఆయన..పండితుల సూచనలతో క్యాంపు ఆఫీస్లోని కొంత భాగాన్ని కూల్చేసి.. తన జాతకం, వాస్తు ప్రకారం మళ్లీ నిర్మిస్తున్నారని తెలుస్తోంది.ఇలా అన్ని విధాగులుగా ప్రయత్నిస్తున్నా.. మంత్రివర్గ విస్తరణ జరక్కపోవడం, జరిగినా తనకు అవకాశం వస్తుందో లేదోనన్న ఆందోళనలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పాలనను మెచ్చుకుంటూ, సొంత ప్రభుత్వంపై సెటైర్లు వేస్తున్నారన్న చర్చ రాజకీయవర్గాల్లో జోరుగా సాగుతోంది.

ఆ మధ్య మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డిని పొగడ్తలతో ముంచెత్తారు కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి. ఏకంగా కాబోయే ముఖ్యమంత్రి ఉత్తమ్ అంటూ వ్యాఖ్యలు చేసి చర్చకు తెరలేపారు. అయితే మంత్రివర్గ విస్తరణ జరిగితే తనకు బెర్త్ దక్కకుండా ఉత్తమ్ అడ్డు రాకుండా ఉండాలనే వ్యూహంతోనే ఆయన అలా మాట్లాడారన్న అభిప్రాయాలు ఉన్నాయి.ఎన్నికలకు ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్లో చేరిన రాజగోపాల్రెడ్డి? మంత్రి వర్గంలో బెర్త్ హామీతోనే కాంగ్రెస్ కండువా కప్పుకున్నట్లు ప్రచారం ఉంది. అయితే తొలి విడత మంత్రివర్గంలోనే రాజగోపాల్రెడ్డి అన్న కోమటిరెడ్డి వెంకట్రెడ్డికి అవకాశం ఇచ్చారు. అన్నదమ్ములిద్దరినీ ఒకేసారి క్యాబినెట్లోకి తీసుకుంటే విమర్శలు వస్తాయని రాజగోపాల్ను వెయిటింగ్లో పెట్టినట్లు చెబుతున్నారు.మలివిడత విస్తరణలో రాజగోపాల్రెడ్డి కి తప్పకుండా అవకాశమిస్తామని అప్పట్లో హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పుడేమో మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతుండటం..పార్టీలు మారిన రాజగోపాల్ రెడ్డికి పదవి ఎలా ఇస్తారని.. ఒకే ఇంట్లో ఇద్దరికి ఎలా అవకాశం కల్పిస్తారన్న ప్రశ్నలు తలెత్తడంతోనే రాజగోపాల్రెడ్డి టోన్ మార్చినట్లు టాక్ వినిపిస్తోంది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కార్నర్ చేసేలా మాట్లాడుతున్నారన్న చర్చ జరుగుతోంది. చూడాలి మరి రాబోయే రోజుల్లో రాజగోపాల్రెడ్డి రాగం ఇంకా ఎన్ని రకాలుగా వినిపించబోతుందో.

# సిమెంట్ ఫ్యాక్టరీ ప్లాంట్ స్లాబ్ కుప్పకూలడంతో ఇద్దరు మృతి

భోపాల్ ;సిమెంట్ ఫ్యాక్టరీ ప్లాంట్ స్లాబ్ కుప్పకూలడంతో ఇద్దరు మృతి చెందారు. ఈ విషాద ఘటన మధ్యప్రదేశ్లో చోటుచేసుకుంది. పన్నా జిల్లాలోని జేకే సిమెంట్ ఫ్యాక్టరీ ప్లాంట్లోని యూనిట్లో ఓ నిర్మాణం కూలిపోవడంతో ఇద్దరు కార్మికులు మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన వారిని వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. నిర్మాణంలో ఉన్న ప్లాంట్లోని ఒక విభాగంలో సీలింగ్ స్లాబ్ను ఏర్పాటు చేస్తున్నారు.ఈ సమయంలో పలువురు కార్మికులపై సెంటర్ ప్రాంతం కూలిపోయింది. దీంతో శిథిలాల క్రింద చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. పలువురు బయటకు తీసుకొచ్చి చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. కాగా, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# పెద్దపల్లి జిల్లాను టీబి రహిత జిల్లాగా మార్చాలి

పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లాను టీబి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న కుమారి పిలుపునిచ్చినట్లు టీబి యూనిట్ సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి తెలిపారు. రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పెద్దపల్లి పట్టణ ఆరోగ్య మందిర్ తిలక్ నగర్, కమ్మరివాడలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నిక్షయ్ శిబిర్ కార్యక్రమాన్ని డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. పెద్దపల్లి టిబి రహిత పట్టణంగా ప్రతి ఒక్కరి భాగ్యస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ కె.వి సుధాకరరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అనుమానిత లక్షణాలున్న వారికి పరీక్షలు నిర్వహించి వారి నుండి కఫాన్ని సేకరించి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా ఆరు నెలల మందులను అందిస్తుందని తెలిపారు. బాధితుల నుండి కఫాన్ని సేకరించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి.ఎస్ మమత, నోడల్ పర్సన్ లక్ష్మి, ఏ.ఎన్.ఎం సంతోష, ఆశలు శ్రీమతి మాలతి వాణి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అహింస వాదంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన ఉద్యమ నేత మహాత్మా గాంధీ

కరీంనగర్ : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతలు మాట్లాడుతూ..ఆనాడు ఉప్పు సత్యాగ్రహంతో అహింసా మార్గంలో ఈ దేశ స్వాతంత్ర ఉద్యమానికి నాందిపలికిన మహా నాయకులు మహాత్మా గాంధీ ఈ దేశాన్ని ఆక్రమించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టడానికి కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు ఏవో హ్యూమ్ తో కలిసి ఉద్యమాన్ని నడిపి ఈ దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువులను అందించిన మహాత్మా గాంధీ అని, ఆ మహానేతను చంపిన కాటిసీను పూజిస్తూ నేడు ఈ దేశంలో కొంత మంది దుర్మార్గులు వారి భావజాలాన్ని దేశ ప్రజలపై చూపించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజాస్వామ్య వాదులంతా ఏకమై మహాత్మా గాంధీ చూపిన బాటలో నడవాలని వారి ఆశ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ తాజ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి , శ్రవణ్ నాయక్ ,గడ్డం విలాస్ రెడ్డి, చర్ల పద్మ, అహ్మద్ అలీ, విక్టర్ ,వెన్న రాజ మల్లయ్య, కల్వల రామచందర్, నిహాల్ ,వంగల విద్యాసాగర్ ,నాగుల సతీష్, పడిసెట్టి భూమయ్య, సలీముద్దీన్ ,సిరికొండ శివప్రసాద్, కుంభాల రాజ్ కుమార్, మంద మహేష్ , పర్వత మల్లేశం, చాంద్, ఇమ్రాన్, జీడి రమేష్, స్వప్న శ్రీ ,వాసిం, హసీనా, ముల్కల కవితయోన, హస్తపురం తిరుమల, ఇన్నారెడ్డి ,సిరిపురం నాగప్రసాద్ లావణ్య, సుంకరి గణపతి ,దిండిగాల మధు, చింతల కిషన్ ,మూల జయపాల్ , బాశెట్టి కిషన్, బండి శరణ్య ,మాలోతు మహాలక్ష్మి, భాకరపు శివయ్య, పాష, శిల్ప, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతుల ద్వారానే గుర్తింపు, బాధ్యత,ఉత్సాహం పెరుగుతుంది

## పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్

రామగుండం : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి కమిషనరేట్ అర్మడ్ విభాగం లో పనిచేస్తున్న ఎఆర్ కానిస్టేబుల్ లు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందిన సందర్భంగా అట్టి అధికారులకు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారుఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏ సి పి సుందర్ రావు, ఆర్ ఐ వామన మూర్తి, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మా గోడు వినండి

హైదరాబాద్ : హైదరాబాద్ లోని గాంధీభవన్ లో నిర్వహించిన మంత్రులతో ముఖాముఖి కార్యక్రమానికి వచ్చిన మరుగుజ్జు దంపతులు ఇప్పుడు రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన ఈ జంట.. తమ బాధలను వెల్లబోసుకున్నారు. ఫుట్ పాత్ పై ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకుని జీవనం సాగించే ఈ దంపతులు.. తమకు ఉండడానికి ఇల్లు లేదని, రేషన్ కార్డ్ కూడా లేదని వాపోయారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎలాంటి ఫలితం లేదని వాపోయారు. ఇద్దరు పిల్లలతో వచ్చిన ఈ మరుగుజ్జు దంపతులు అనేక బాధలు పడుతూ నగరంలో కాలం వెల్లబోస్తున్నారు. ఇంటి అద్దె కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. సర్కారు ఆఫీసుల చుట్టూ తిరిగి, తిరిగి అలసిపోయిన ఈ మరుగుజ్జు దంపతులు.. ఇప్పుడు మంత్రులతో ముఖాముఖి తలుపు తట్టారు.మలక్ పేట నుంచి ఇద్దరు పిల్లలతో కలిసి వచ్చిన మరుగుజ్జు దంపతులు మంత్రులతో ముఖాముఖి కార్యక్రమానికి వచ్చి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిశారు. ఉండడానికి ఇల్లు లేదని, రేషన్ కార్డ్ లేదని ఆయనకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఈ జంట.. ఫుట్ పాత్ పై ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకుని జీవనం సాగిస్తున్నామని చెప్పారు. అంతకుముందు ప్రజాపాలనలోనూ రేషన్ కార్డ్, ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నా.. తమకు మంజూరు కాలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పట్నుంచి తాము ఆఫీసులు, ప్రజాప్రతినిధులు చుట్టూ తిరుగుతున్నామన్నారు. వారి ఇద్దరు పిల్లలు సైతం అనారోగ్యంతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారంలో రోజూ కేవలం రూ.200 మాత్రమే వస్తాయని, నెలకు ఇంటి అద్దె రూ.8వేలు కడుతున్నామన్నారు. తమ పరిస్థితిని చూసి ప్రభుత్వమే తమకు సహాయమందించాలని, ఆదుకోవాలని కోరారు.ప్రజల సమస్యలతో పాటు పార్టీ కేడర్ ఇబ్బందులను నేరుగా తెలుసుకుని వాటిని అప్పటికప్పుడు పరిష్కారించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన కార్యక్రమమే మంత్రులతో ముఖాముఖి. పీసీసీ చీఫ్ గా మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన కేవలం వారం రోజుల్లోనే అంటే గతేడాది సెప్టెంబర్ చివరి వారంలో ఈ ప్రోగ్రామ్ ను ప్రారంభించారు.

# నామినేటెడ్ పోస్టులకు కండిషన్స్

విజయవాడ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచిపోయింది. ఇప్పటికే రెండు విడతల్లో దాదాపు 80 పోస్టులను భర్తీ చేసిన సీఎం చంద్రబాబు..ఇప్పుడు మిగిలిన నామినేటెడ్ పోస్టులు, పార్టీ పదవుల భర్తీపై ఫోకస్ పెట్టారు. జూన్‌లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్మకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని తేల్చిచెప్పారు. 214 మార్కెట్ కమిటీలు, 11వందల ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని, రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామన్న చంద్రబాబు..పదవి పొందినవాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని..పనితీరు ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని వివరించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు చంద్రబాబు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్లు పార్టీ..క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు చంద్రబాబు.టీడీపీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్టీ ఇంఛార్జ్‌లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం. టీడీపీ సభ్యత్వ నమోదులో బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు. ఇక ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు సీఎం. ఎమ్మెల్యేలం..ఎంపీలం అయిపోయాం కాబట్టి ఇక కార్యకర్తలతో పనిలేదని అనుకోవద్దని.. కష్టపడిన క్యాడర్, లీడర్‌కు న్యాయం జరిగేలా నామినేటెడ్ పదవులు భర్తీ ఉండాలన్నారు.ఇప్పటికే రెండు విడతల్లో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసింది కూటమి సర్కారు. అయితే ఆ రెండుసార్లు కూడా..కొందరికి అవకాశం దక్కలేదు. ప్రధానంగా టీడీపీ నుంచి చాలామంది ఆశావహులు ఉన్నారు. ఎన్నికల సమయంలో సీట్లు వదులుకుని..పార్టీ కోసం త్యాగం చేసినవారిలో చాలామంది నామినేటెడ్ పోస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా సహా..దేవినేని ఉమా, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వంటివారు వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. వీరికితోడు నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కూడా..అనంతపురం జిల్లాకు చెందిన యామినీ బాల కుటుంబం కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.ఇక గుంటూరుకు చెందిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కళ్లుకాయలు కాచేలా పదవి కోసం చూస్తున్నారు. ఈయన గత ఎన్నికల్లో టికెట్‌ను త్యాగం చేశారు. అదేవిధంగా పిఠాపురం సీటును త్యాగం చేసిన వర్మ కూడా ఈ జాబితాలోనే ఉన్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా చాలామంది చంద్రబాబు చల్లటి చూపు కోసం ఎదురు చూస్తున్నారు. దాదాపుగా ఇంకా 60 కార్పొరేషన్ల పదవులను భర్తీ చేయాల్సి ఉంది. ఇందులో పలు కీలక శాఖల కార్పొరేషన్లు ఉన్నాయి. అలాగే అధికార భాషా సంఘం, సాహిత్య అకాడమీ, స్కూల్ ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రా కార్పొరేషన్, నెడ్ క్యాప్, ప్రణాళిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, కనీస వేతనాల కార్పొరేషన్ల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇవి కాకుండా పలు కుల సంఘాల కార్పొరేషన్ కూడా పెండింగ్‌లోనే ఉన్నాయి.ఈసారి భర్తీ చేసే పోస్టుల్లో తెలుగు యువతలో కీలకంగా పనిచేసిన నాదెండ్ల బ్రహ్మం చౌదరి పేరు ప్రధానంగా వినిపిస్తుంది. అలాగే గన్ని ఆంజనేయులు, బూరుగుపల్లి శేషారావు, కనపర్తి శ్రీనివాసరావు, సాహెబ్, మాల్యాద్రి, దారపునేని నరేంద్ర, ఏవీ సుబ్బారెడ్డి, ప్రభాకర్ చౌదరి, సుగుణమ్మ, పరుచూరి కృష్ణ, బండారు హనుమంతరావు, గంటాగౌతమ్, పెందుర్తి వెంకటేశ్, నల్లపాటి రాము, చిరుమామిళ్ల మధు, మాజీ ఎమ్మెల్యే రామానాయుడు పదవులు ఆశిస్తున్నారు. జనసేన నుంచి కూడా అమ్మిశెట్టి వాసు, రాయపాటి అరుణ, రామకృష్ణ, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, బీజేపీ నుంచి పాతూరు నాగభూషణం, అన్నం సతీష్, బాజీ, కోలా ఆనంద్ నామినేటెడ్ పోస్టుల రేసులో ఉన్నారుఇలా ఆశావహులు లిస్ట్ చాలా పెద్దగా ఉంది. కూటమిలోని మూడు పార్టీల నుంచి నామినేటెడ్ పోస్ట్ కోసం పోటీ పడుతున్న నేతలు..ఎవరికి ఏ కార్పొరేషన్ పదవి దక్కుతుందోనని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అయితే ఏళ్లుగా పార్టీని అంటిపెట్టుకుని ఉన్న నేతలు, టికెట్ త్యాగం చేసిన లీడర్లు అయితే కార్పొరేషన్ పదవుల కంటే..ఎమ్మెల్సీ బెర్తుల కోసమే పట్టుబడుతున్నారట. ఎవరికి నామినేటెడ్ పోస్టులు దక్కబోతున్నాయి. ఏ నేతలు ఎమ్మెల్సీలు కాబోతున్నారు..పార్టీ పదవుల్లో కీలక పోస్టులు దక్కించుకునేదెవరో మరికొన్ని రోజుల్లోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది

# ప్రకాశంజిల్లాల్లో ఎయిర్ పోర్టు అడుగులు

ఒంగోలు : ప్రకాశం జిల్లాలో ఎయిర్‌పోర్టు కల సాకారమయ్యే టైమ్ వచ్చేసింది. కూటమి సర్కార్ చొరవతో ఒంగోలు ఎయిర్‌పోర్టు స్వప్నం సాకారం కాబోతుంది. సియం చంద్రబాబు నాయుడు చొరవతో ఏపీలో కొత్తగా ఏడు ఎయిర్‌పోర్టుల ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఒంగోలు సహా ఏపీలో 7 కొత్త ఏయిర్‌పోర్టుల నిర్మాణాలు చేపట్టనున్నట్టు ప్రకటించారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. ఒంగోలుకు సమీపంలోని అల్లూరు ఆలూరు మధ్యలో ఏయిర్ పోర్టు ఏర్పాటుకు అనుకూల భూములున్నాయని రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపించారు.. గతంలో వాన్‌పిక్ కోసం సేకరించిన భూముల్లో 732 ఎకరాలను కేటాయించే దిశగా ప్రణాళికలు సిద్ధం పట్టాలెక్కాయి.ఎయిర్‌పోర్ట్ అథారిటీ నుంచి అధికారుల బృందం ఒంగోలు పరిసర ప్రాంతాల్లో పర్యటించింది. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, నగర మేయర్ గంగాడ సుజాత, ఇతర జిల్లా అధికారులు బృందం సభ్యులతో కలిసి ఒంగోలు సమీపంలోని కొప్పోలు, అల్లూరు, ఆలూరు మధ్య ఉన్న వాన్‌పిక్ స్థలాలను పరిశీలించారు. ఇప్పటికే వాన్‌పిక్ ఆధీనంలో ఉన్న 600 ఎకరాలతో పాటు మరో 150 ఎకరాలు రైతుల నుంచి సేకరించాల్సి ఉంది. ఈ భూములు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అనువుగా ఉన్నాయా.. లేదా.. అన్న విషయంలో ఎయిర్‌పోర్ట్ అధికారుల బృందం అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ప్రతిపాదిత స్థలం లేఅవుట్లను పరిశీలించారు. కూటమి సర్కార్ చొరవ వల్లే ఎన్నో ఏళ్ల తమ కల సాకారం అవుతుందని హర్షం వ్యక్తం చేశారు స్థానికులు.భూముల ధరలు పెరగడంతో పాటు స్థానికంగ విద్యా, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయంటున్నారు. ఒంగోలు సమీపంలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం వల్ల ప్రకాశం జిల్లా పారిశ్రా మికంగా అభివృద్ధి చెందుతోంది. తూర్పు ప్రకాశంలో ఇంతవరకు ఎలాంటి పెద్దపరిశ్రమలు లేకపోవడంతో కోస్తాతీరం అభివృద్ధి చెందలేదు. రానున్న రోజుల్లో ఒంగోలుసమీపంలో విమానాశ్రయం, కొత్తపట్నం దగ్గర పోర్టు నిర్మిస్తే తూర్పు ప్రకాశం అభివృద్ధిలో అగ్రభాగం లోఉండే అవకాశాలున్నాయి. ఈ పరిస్థితుల్లో కేంద్ర విమానయానసంస్థ అధికారులు ఒంగోలులో పర్యటించిన నేప ధ్యంలో జిల్లా ప్రజల్లో విమానాశ్రయం ఆశలు చిగురిస్తున్నాయి విమానాశ్రయం ఏర్పాటుకు ఎపిఎడిసికి 1.92 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడంతో జిల్లా ప్రజల్లోపూర్తిస్థాయి నమ్మకం ఏర్పడింది. ప్రతిపాదనలు పట్టాలెక్కాయి.

# ఢిల్లీ ప్రచారానికి చంద్రబాబు, పవన్

విజయవాడ : భారతీయ జనతా పార్టీ.. పలు రాష్ట్రాల్లో అవలంభించిన గెలుపు ఫార్ములాను ఢిల్లీ గల్లీలో అమలు చేయబోతోంది. ఏపీ సెంటిమెంట్‌తో ఢిల్లీలో కూడా తిరుగులేని విక్టరీ కొట్టాలని భావిస్తోంది బీజేపీ అధిష్ఠానం.. సార్వత్రిక ఎన్నికల ప్రభంజనం తర్వాత మహారాష్ట్రలో మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. 132 స్థానాల్లో గెలిచి బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఈ ఫలితాలు మోదీకి ఎంతో శక్తినిచ్చాయి. విడిపోతే అంతర్థానమైపోతాం.. ఒక్కటిగా ఉంటే సురక్షితంగా ఉంటాం అనే నినాదాలతో పాటు బంగ్లాదేశ్ చొరబాటుదారుల సమస్యను బలంగా లేవనెత్తారు. వీటితో పాటు ఏపీలో కూటమి నేతల ప్రచారం బాగా కలిసొచ్చింది. ఇలా అన్నీ కలిసి మహాయుతి కూటమికి తిరుగులేని విజయాన్నందించాయి. ఎన్డీఏ సంఖ్యా బలంలో కీలకంగా టీడీపీ, జనసేన.. వేర్వేరు రాష్ట్రాల్లో ఎన్డీఏ గెలుపు కోసం తమవంతు పాత్రను పోషిస్తున్నాయి. మరఠ్వాడా, విదర్భ, పశ్చిమ మహారాష్ట్ర ప్రాంతాల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో బీజేపీ అధిష్ఠానం ప్రచారం చేయించింది. మొత్తం ఐదు బహిరంగ సభలు.. రెండు రోడ్ షోలకి ప్లాన్ చేసింది. తెలుగువాళ్లు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతాల్లో పవన్‌తో ప్రచారం చేయించి ఓట్లను రాబట్టుకోవడంలో సక్సెస్ అయింది. సీఎం చంద్రబాబు ప్రచారానికి వెళ్లాల్సి ఉన్నా ఆఖరి నిమిషంలో మహారాష్ట్ర వర్యటన రద్దయింది.ఏపీలో కూటమి నేతలు మహారాష్ట్రలో ప్రచారానికి వెళ్లడం.. అక్కడ విజయం సాధించడాన్ని బీజేపీ సెంటిమెంట్‌గా భావిస్తోంది. ఇప్పుడదే సెంటిమెంట్‌ను ఢిల్లీలోనూ ప్రయోగించాలనుకుంటోంది. హస్తినలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార, విపక్ష పార్టీలు ఎన్నికల ప్రచారంలో మునిగిపోయాయి. ఓటర్లను ఆకట్టుకునేందుకు హామీల వర్షం కురిపిస్తున్నాయి. ఈ క్రమంలో బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ సీఎం చంద్రబాబును ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో దింపబోతుంది. ఫిబ్రవరి 1న ఢిల్లీలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు చంద్రబాబు. తెలుగువాళ్లు నివసించే ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయబోతున్నారు.అలాగే పవన్ కల్యాణ్ కూడా ప్రచారంలో పాల్గొంటారని తెలుస్తోంది. బహిరంగ సభలు, రోడ్ షోలు ఎక్కడెక్కడ ఎలా ఉండాలన్న దానిపై త్వరలో క్లారిటీ రానుంది. కూటమి నేతల ప్రచారం మహారాష్ట్రలో వర్కవుట్ అయినట్టే ఢిల్లీలోనూ కలిసొస్తుందని బీజేపీ అధిష్ఠానం లెక్కలేసుకుంటోంది.ఢిల్లీలో ఆప్ వరుసగా రెండుసార్లు అధికారాన్ని చేజిక్కించుకుంది. ముచ్చటగా మూడోసారి విక్టరీ కొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. అటు బీజేపీ మాత్రం ఆప్ విజయాలకు బ్రేక్ వేసి హస్తినలో కాషాయ జెండా ఎగరేయాలని కంకణం కట్టుకుంది. ఈ క్రమంలోనే తమ పార్టీ అభ్యర్థుల మద్దతు కోసం మిత్రపక్షాలను రంగంలోకి దింపాలని భావిస్తోంది.

# ఒక్కోక్కొ వివాదంలో ఇరుక్కుంటున్న వైసీపీ నేతలు

కాకినాడ : అయిదేళ్ల పాలనతో అనేక అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడిన వైసీపీలో ముఖ్య నాయకులందరూ కూటమి ప్రభుత్వానికి టార్గెట్ అవుతున్నారు. వైసీపీ మౌత్ పీస్‌లా పనిచేసి టీడీపీ, జనసేన అధినేతలతో పాటు, ఆ పార్టీల ఇష్టానుసారం నోరుపారేసుకున్న వారంతా.. ఇప్పుడు ఒకొక్క వివాదంలో ఇరుక్కుంటూ కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అయితే అలాంటి వారికి సొంత పార్టీ నుంచి ఎలాంటి మద్దతు లభించడం లేదంట. ఎవరిపై వచ్చిన ఆరోపణలకు వారే సమాధానాలు ఇస్తున్నారు తప్ప పార్టీలో ఇతర నేతలు మాత్రం వారికి సపోర్ట్‌గా మాట్లాడటం లేదట. దీంతో అసలు పార్టీలో ఏం జరుగుతుందో అర్థం కాక కేడర్ గందరగోళంలో పడుతోందంట. అసలు వైసీపీ పెద్దల మౌనం వెనుక.ప్రభుత్వం మారినప్పటి నుంచి పలువురు వైసీపీ ముఖ్య నేతలు రకరకాల ఆరోపణలు ఎదుర్కోవాల్సి వస్తూ.. కేసుల చట్రంలో ఇరుక్కుంటున్నారు. పార్టీలో కీ లీడర్ విజయసాయిరెడ్డి దగ్గరి నుంచి రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని, అంబటి రాంబాబు, రోజా వంటి ముఖ్య నేతలు వివిధ అభియోగాలు ఎదుర్కొంటున్నారు. జగన్‌కు సలహాదారుడిగా వ్యవహరించిన పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు భార్గవ్‌లు కూడా అరెస్టుల భయంతో కోర్టు మెట్లు ఎక్కుతున్నారు. అయితే ఆయా నేతలపై ఆరోపణలు వచ్చిన సమయంలో ఎవరికీ వారే బయటకు వచ్చి అసలేం జరిగిందనే దానిపై వివరణలు ఇచ్చుకోవాల్సి వస్తుంది.అంతే తప్ప ఎక్కడా కూడా ఒకరికి మద్దతుగా మరొకరు మాట్లాడిన సందర్భాలు కనపడటం లేదు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలు మాత్రమే వివరణలు ఇచ్చుకుంటున్నారు. మామూలుగా ఏ పార్టీలో అయినా అధికారం ఉన్నా లేకపోయినా ఆరోపణలు ఎదుర్కునే నాయకులకు మద్దతుగా పలువురు నేతలు బయటకు వచ్చి మాట్లాడతారు. అధికారంలో ఉన్నప్పుడు వైసీపీలో కూడావిమర్శలను తిప్పికొట్టడానికి నాయకులంతా మీడియా ముందు ప్రత్యక్షమయ్యేవారు. కానీ ఓటమి తర్వాత వైసీపీలో అలాంటి సిట్యువేషన్ లేకపోవటం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.పౌరసరఫరాల శాఖ అద్దెకు తీసుకున్న పేర్ని నాని భార్య జయసుధ పేరిట ఉన్న గోడౌన్‌లో వేల బస్తాల రేషన్ బియ్యం మాయమయ్యాయి. దానిపై ప్రభుత్వం కేసు పెట్టింది. పౌరసరఫరాల అధికారుల ఫిర్యాదు మేరకు గోడౌన్ యజమాని జయసుధపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేయడమే కాకుండా, ఆమెను అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. ఈ కేసులో విచారణకు హాజరు కావాలని పేర్ని నాని ఆయన కుమారుడు కిట్టుకు కూడా నోటీసులు జారీ చేసేందుకు పోలీసులు ఆయన ఇంటికి వెళ్లటం.. వారు లేకపోవటంతో నోటీసులు ఇంటికి అంటించి వెళ్ళటం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి.అప్పట్లో నాలుగు రోజులు ఎవరికి అందుబాటులో లేని పేర్ని నాని వైసీపీ సెంట్రల్ ఆఫీస్ లో సడెన్ ఎంట్రీ ఇచ్చారు. జరిగిన పరిణామాలపై మీడియా ముందుకు వచ్చిన పేర్ని నాని.. వ్యక్తిగతంగా కక్ష తీర్చుకోవాలంటే తన సతీమణిని విడిచిపెట్టి, తనను అరెస్టు చేసుకోవచ్చన్నారు. తనను కట్టుకున్న నేరానికి నా భార్య వ్యక్తిత్వహననానికి గురవుతుందని చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. టెక్నికల్‌గా తమ బాధ్యత లేకున్నా.. నైతికంగా బాధ్యత వహిస్తూ అధికారులు చెప్పినట్లుగా జరిమానా చెల్లించామన్నారు. తమ కుటుంబం ఎటువంటి తప్పు చేయలేదని తన తల్లి మీద ఒట్టేసి చెబుతున్నానన్నారుతమపై కక్ష కట్టి తన భార్య, గోడౌన్ ఇన్‌చార్జి మీద కేసు నమోదు చేశారన్నారు. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టుకు వెళ్తే రకరకాల కుట్రలు చేశారని పేర్ని నాని ఆరోపించారు. అధికారులు అడిగినట్లు జరిమానా కట్టాక కూడా క్రిమినల్ కేసులు పెట్టడం సివిల్ సప్లైస్ చరిత్రలోనే లేదన్నారు. పేర్ని నాని వరుస పరిణాలమాలపై మీడియా సమావేశం అనంతరం కూటమి నేతలు ఆయనకు గట్టిగానే కౌంటర్ లు ఇవ్వటం స్టార్ట్ చేశారట. మంత్రులు నాదెండ్ల మనోహర్ తో పాటు కొల్లు రవీంద్ర సహా టీడీపీ నేతలు ప్రభాకర్ రెడ్డి, బుద్దా వెంకన్న తదితరులు పేర్ని నానిపై తీవ్ర విమర్శలు గుప్పించారు.గతంలోనే తమను టార్గెట్ చేసి కేసులు పెట్టించినప్పుడు ఏమైందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేర్నినాని కేనా పెళ్లాం పిల్లలు.. తమకు లేరా అని కూటమి నేతలు ఫైర్ అయ్యారు. మంత్రిగా ఉన్నప్పుడు పేర్నినానికి ఆడవాళ్లు గుర్తుకురాలేదా అంటూ సెటైర్లు వేశారు. కూటమి నేతలు ఒకరి తర్వాత మరొకరు వరుసగా టార్గెట్ చేస్తుండటంతో పేర్ని నాని సైలెంట్ అయిపోవాల్సి వచ్చింది. అయితే కూటమి నేతలు వరుసబెట్టి నానిపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నా వైసీపీ నుంచి ఇతర నేతలు ఎవరూ ఈ విషయంలో రియాక్ట్ కాలేదు.. వైజాగ్ లో ప్రెస్ మీట్ పెట్టిన బొత్స సత్యనారాయణ హైదరాబాద్ లో ప్రెస్ మీట్లు పెట్టిన బుగ్గన, శ్రీకాంత్ రెడ్డి కానీ చిత్తూరులో మాట్లాడిన ఎంపీ మిథున్ రెడ్డి కానీ.. ఇతర సీనియర్లు కూడా వారు మాట్లాడాలనుకున్న విషయాలను మాట్లాడారే తప్ప నాని అంశాన్ని ప్రస్తావించలేదు.గతంలో విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామక?ష్ణారెడ్డి వంటి నేతలు ఆరోపణలు ఎదుర్కొన్న సమయంలో కూడా.. ఎవరిపై వచ్చిన ఆరోపణలకు వారే సమాధానాలు చెప్పారే తప్ప ఇతర వైసీపీ నేతలెవ్వరూ వారికి సపోర్ట్‌గా బయటకు రాలేదు.. ఆరోపణలు, విమర్శలు ఎదుర్కొంటున్న తమ నేతలకు సొంత పార్టీ వారే అండగా నిలబడకపోవడం వైసీపీ శ్రేణులకు మింగుడు పడటం లేదంట. దాని గురించి ప్రస్తావిస్తే వైసీపీ అధిష్టానం మాత్రం అవసరమైన సమయంలో అందరూ కచ్చితంగా స్పందిస్తారని చెబుతోందట.పార్టీ లీడర్ల నుంచి క్యాడర్ వరకు ఎవరికైనా ఏ ఇబ్బంది వచ్చినా వారికి పార్టీ అండగా ఉంటుందని జగన్ బయటకు వచ్చినప్పుడల్లా చెప్పి వెళుతున్నారు. పార్టీలో ప్రతీ ఒక్కరూ ముఖ్యమేనని అందరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి పోతున్నారు .. ఆయన మాట్లాడం కాదుకదా పార్టీలో ఒకరికి మద్దతుగా మరొకరు స్పందించడం మానేశారు. దాంతో ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతల విషయంలో అసలు పార్టీ లైన్ ఏంటనేది స్పష్టత రాకపోవడం పార్టీ వర్గాలను అయోమయానికి గురిచేస్తోందట. పార్టీలోని కీలక నేతలకే దిక్కులేక పోతే ఇక తమను పట్టించుకునేదెవరని? వైసీపీ శ్రేణులు బెంబేలెత్తి పోతున్నాయంట.

# వైసీపీకి దిశా,నిర్దేశం ఎవరు..

విజయవాడ : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు టీటీడీ ఎంపీలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈనెల 31న పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.. ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుండటంతో.. చంద్రబాబు ఎంపీలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఏవిధంగా కేటాయింపులు ఉంటాయి..? వాటిమీద ఎలా స్పందించాలి.? బడ్జెట్‌పై చర్చలో ఎలా వ్యవహరించాలి..? ఎలాంటి అంశాలు లేవనెత్తాలి..? అనే విషయాలపై గైడెన్స్ ఇచ్చారు. రాష్ట్రానికి నిధులు తీసుకురావడమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రాజధాని అమరావతిని హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలతో అనుసంధానిస్తూ బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు ఈ ఐదేళ్లలో కచ్చితంగా శంకుస్థాపన చేసేలా ఎంపీలంతా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం లభించేలా ప్రయత్నించాలన్నారు.ఎంపీలతో చంద్రబాబు మీటింగ్‌లో అమరావతి, పోలవరం కీలకమైన ప్రాజెక్టులే ప్రధానంగా ప్రస్తావనకొచ్చినట్టు తెలుస్తోంది. గత బడ్జెట్‌లోనే పోలవరం కోసం 12 వేల కోట్ల పైచిలుకు నిధులు కేటాయించింది కేంద్రం. కానీ.. చివరి డీపీఆర్‌ను ఆమోదించి ఆ మేరకు నిధులు విడుదల చేసేలా కార్యాచరణ ఉండాలి? పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో చివరి పైసా వరకూ తమదే బాధ్యత అని ఇటీవలే హోంమంత్రి అమిత్‌షా హామీ ఇచ్చారు. అటు.. అమరావతి మౌలిక సదుపాయాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి రాష్ట్రానికి నిధులు రావాల్సిన నిధులు, తీసుకురావాల్సిన విధానంపైనా పార్టీ ఎంపీలకు డైరెక్షన్ ఇచ్చారు సీఎం చంద్రబాబు..ఇక టీడీపీ సంగతి అటుంచితే? వైసీపీలో కేంద్ర బడ్జెట్ సమావేశాలపై ఎలాంటి ఊసు లేదు. వైసీపీ ఎంపీలతో అధినేత భేటీ అయ్యిందీ లేదు. ఎంపీలకు దిశానిర్దేశం, గైడెన్స్ అన్న మాటలు అస్సలేలేవు. అసలేంటి వైసీపీలో ఏం జరుగుతోంది?? కీలక బడ్జెట్ టైమ్‌లోనూ కామ్‌గా ఉండటమేంటి?? అంటూ పొలిటికల్ సర్కిల్‌లో హాట్‌హాట్ డిబేట్స్ నడుస్తున్నాయ్.ఇక విజయసాయి రెడ్డి రాజీనామాతో వైసీపీ కాస్త డల్ అయినట్లు తెలుస్తోంది. మూడేళ్లు ఉండగానే రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు విజయసాయిరెడ్డి. అంతేకాదు పార్టీకి కూడా గుడ్‌బై చెప్పేశారు. అయితే పార్లమెంట్ సెషన్స్‌లో విజయసాయిరెడ్డి కీలకంగా వ్యవహరించేవారు. పార్లమెంట్‌లో వైసీపీకి టీమ్ లీడ్‌గా ఉండేవారు. ఇప్పుడాయన లేకపోవడం వైసీపీ పెద్దలోటే అయినప్పటికీ? ఆయన స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారు. వైసీపీ ఎంపీలను ఎవరు లీడ్ చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది?! రాజ్యసభలో 11 మందిగా ఉండే వైసీపీ టీమ్ ఇప్పుడు ఏడుకి పడిపోయింది. అంతకుముందు బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకటరమణ, ఆర్.కృష్ణయ్య రాజీనామా చేయగా? తాజాగా విజయసాయిరెడ్డి పార్టీని వీడటంతో ఆ సంఖ్య ఏడుకి తగ్గింది. ప్రస్తుతం వైవీ సుబ్బారెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, నిరంజన్ రెడ్డి, అయోధ్య రామిరెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి, గొల్ల బాబూరావు రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. మరి వీరిలో ఎవరు విజయసాయిరెడ్డి పాత్ర పోషిస్తారు?? పార్టీ గొంతును ఎవరు గట్టిగా వినిపిస్తారన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది.మొత్తంగా బడ్జెట్ సెషన్స్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఏపీలోని పార్టీలని ప్రిపేర్ అవుతుంటే వైసీపీలో మాత్రం నిర్లిప్తత కనిపిస్తోంది. ఇప్పటివరకు పార్టీ అధినేత ఎంపీలతో భేటీ కాకపోవడం, దిశానిర్దేశం చేయకపోవడం చర్చనీయాంశమైంది.

# తమ్ముళ్ల మధ్య తారాస్థాయికి యుద్ధం

తిరుపతి : తంబళ్లపల్లె నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి జయచంద్రారెడ్డి వర్సెస్ తెలుగు తమ్ముళ్ల మధ్య యుద్ధం తారా స్థాయికి చేరింది. చంద్రబాబుపై రాళ్ల దాడి చేయడంతో పాటు యువ నేత నారా లోకేష్‌పై బూతు పురాణంతో విరుచుకుపడిన వ్యక్తులను పార్టీలోకి చేర్చుకుంటున్న ఇన్చార్జ్‌పై తంబళ్లపల్లె తమ్ముళ్లు రగిలిపోతున్నారంట. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభంజనం వీచినప్పటికీ తంబళ్లపల్లెలో టీడీపీ ఓటమికి పెద్దిరెడ్డి కుటుంబంతో జయచంద్రారెడ్డి చేసుకున్న లోపాయికారీ ఒప్పందమే కారణమని పార్టీ శ్రేణులు విమర్శిస్తున్నాయి. అయితే పార్టీ ఇన్చార్జ్ మాత్రం తనను సొంత వారే వెన్నుపోటు పొడిచారని ఆరోపిస్తున్నారు. ఎవరి వాదనలు ఎలా ఉన్నా ప్రస్తుతం అక్కడ పార్టీకి పెద్ద దిక్కులేకుండా పోయాడంటున్నారు.చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీలో వర్గ విబేధాలు తారాస్థాయికి చేరాయి. తంబళ్లపల్లె నియోజవర్గం తెలుగుదేశం ఆవిర్భావం నుంచి టీడీపీకి బలమైన నియోజకవర్గాల్లో ఒకటిగా ఉండేది. కాని ప్రస్తుతం సరైన నాయకుడు లేని పరిస్థితి ఎదుర్కొంటోంది. 2009లో లక్ష్మీ దేవి కూమారుడు ప్రవీణ్ కూమార్‌రెడ్డి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా ఎంపికయ్యారు. అయితే మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డితో పాటు ప్రవీణ్ కూడా వైసీపీలో చేరిపోయారు. 2014లో వైసీపీ తరపున పోటీచేసిన ప్రవీణ్ ను అప్పుడే టిడిపిలో చేరిన శంకర్ యాదవ్ ఓడించారుసరిగ్గా అప్పుడే మాజీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చూపు తంబళ్లపల్లెపై కూడా పడింది. 2019లో శంకర్ యాదవ్ పై వైసిపి అభ్యర్థిగా పెద్దిరెడ్డి తమ్ముడు ద్వారకానాథ్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిచారు. అ ఎన్నికల్లో ఓటమి తర్వాత తంబళ్లపల్లెలో టీడీపీ పరిస్థితి దారుణంగా మారిపోయింది. పెద్దిరెడ్డి పెత్తనానికి దడిచి జిల్లా అగ్ర నాయకులు కనీసం అటు వైపు దృష్టి సారించలేదంటారు. గత ఎన్నికల ముందు అభ్యర్థి విషయంలో చివరి దాకా అగినా.. అధిష్టానం చివరికి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ కాదని జయచంద్రారెడ్డికి టికెట్ ఇచ్చింది.జయచంద్రారెడ్డి అభ్యర్థిత్వాన్ని శంకర్ వర్గం వ్యతిరేకించింది. ఎన్నికల్లో జయచంద్రరెడ్డి రెడ్డి ఓడిపోయారు. అంతకు ముందు ఎన్నికల్లో సాధించిన మెజార్టీలో నాలుగో వంతు మెజార్టీ సాధించిన పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి రెండో సారి ఎమ్మెల్యే అయ్యారు. అప్పటి నుంచిజయచంద్రరెడ్డికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు శంకర్ అనుచరులకు ఇప్పుడు లోకల్ టీడీపీ కేడర్ కూడా తోడైంది. ఈ మధ్య రెండు వర్గాల మధ్య అధిపత్యపోరు పిక్స్ చేరిందంటున్నారు. ముఖ్యంగా జయచంద్రరెడ్డి తీరును అసలు తమ్ముళ్లు తట్టుకోలేక పోతున్నారంట. 2019 ఎన్నికల్లో దాదాపు 47 వేల ఆధిక్యతతో గెలిచిన పెద్దిరెడ్డి తమ్ముడు గత ఎన్నికల్లో పది వేల మెజార్టీతో గట్టెక్కారు. దానికి పెద్దిరెడ్డి ఫ్యామిలీతో జయచంద్రారెడ్డి చేసుకున్న లోపాయికారీ ఒప్పందమే కారణమన్న ఆరోపణలున్నాయి. దానికి తగ్గట్లే ఎన్నికల తరువాత పెద్దిరెడ్డి అనుచరులను ఆయన పార్టీలో చేర్చుకోవడం మొదలెట్టారు. తంబళ్లపల్లెలో చంద్రబాబుపై రాళ్ళ దాడి చేసివారికి సైతం టీడీపీలో చేర్చుకుని ప్రాధాన్యత ఇస్తున్నారని తెలుగు తమ్ముళు ఆరోపిస్తున్నారు. ఆ క్రమంలో జయచంద్రరెడ్డి తీరుపై పార్టీ పెద్దలకు ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదు చేశారంట. ఇన్‌చార్జ్‌గా ఆయన్ని తప్పించాలని డిమాండ్ చేస్తున్నారంట.ఇదే సమయంలో మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా తంబళ్లపల్లె సెగ్మెంట్లో పోటాపోటీగా ఫ్లెక్సీలు వెలిశాయి. జయచంద్రారెడ్డి వర్గం ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను అయన వ్యతిరేకవర్గం చింపేయడంతో.. శంకర్ వర్గం తెచ్చిన భారీ కేక్ ను నేల పాలు చేసారు జయచంద్రారెడ్డి వర్గీయులు. ఇరు వర్గాలు రోడ్డున పడి కొట్టుకునే స్థితికి రాగా వారిని సముదాయించడం పోలీసులకు తలనొప్పిగా మారింది. ఎన్నికల ముందు శంకర్‌యాదవ్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించిన స్థానిక కేడర్ ఇప్పుడు జయచంద్రారెడ్డి తీరు నచ్చక శంకర్‌తో కలసి అడుగువేస్తున్నారంట.జయచంద్ర రెడ్డి మాత్రం ఎవరు ఎన్ని చెప్పినా వినకుండా వైసీపీ మద్దతుదారులకే సహాయం చేస్తున్నారని ఆరోపణలు తీవ్ర స్థాయిలో వినబడుతున్నాయి. ఎన్నికల ముందు పెద్దిరెడ్డితో లోపాయికారీ ఒప్పందం గురించి ఆరోపణలు ఎదుర్కొన్న జయచంద్రారెడ్డి ఎన్నికల తర్వాత కూడా అదే తీరు ప్రదర్శిస్తుండటంపై తెలుగుతమ్ముళ్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అమల్లోకి వాట్సప్ సేవలు

నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ మరో కీలక సంస్కరణను అమలు చేసేందుకు సిద్ధమైంది. దేశంలో తొలిసారిగా...ప్రభుత్వ పౌరసేవలు, ప్రజల నుంచి వినతులు స్వీకరణ, అవసరమైన సమాచారం అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించనుంది. జనవరి 30 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయిజ వాట్సాప్ సేవలను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. తొలివిడతలో 161 ప్రభుత్వ సేవలు అందుబాటులో తీసుకురానున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. వెరిఫైడ్ ట్యాగ్ తో అధికారిక వాట్సాప్ నంబర్‌ను అందుబాటులో తెస్తామన్నారు. ఈ వాట్సాప్ నెంబర్ వన్‌స్టాప్ సెంటర్‌లా పనిచేస్తుందన్నారు. భవిష్యత్తులో ఈ సేవలను మరింత విస్తృతం చేస్తామన్నారు.ఈ విధానంలో ప్రభుత్వం నేరుగా ప్రజలకు సమాచారం అందిస్తుంది. వాట్సాప్ అకౌంట్ లో భారీవర్షాలు, వరదల కారణంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటన, విద్యుత్ అంతరాయం. పిడుగులు పడే అవకాశం, మీ ప్రాంతంలో జరిగే అభివృద్ధి పనులపై సమాచారాన్ని ఒకేసారి కోట్ల మందికి వాట్సాప్ ద్వారా చేరవేయనుంది.ప్రజలు తమ సమస్యలపై వినతులు, ఫిర్యాదులు చేయవచ్చు. ప్రభుత్వ నెంబర్ కు మెసేజ్ చేస్తే, వెంటనే వారికి ఒక లింక్ పంపిస్తారు. అందులో సంబంధిత వ్యక్తి పేరు, ఫోన్ నెంబర్, అడ్రస్, సమస్యలను టైప్ చేయాలి. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నెంబర్ ఇస్తారు. దీని ఆధారంగా వారి సమస్య పరిష్కారం ఎంత వరకూ వచ్చిందో చెక్ చేసుకోవచ్చు. తమ ప్రాంతంలోని డ్రైనేజీ కాలవల లీకేజీలు, రహదారుల గుంతలు ఫొటోలు తీసి పంపవచ్చు. వాతావరణ కాలుష్యంపై వాట్సాప్ లో ఫిర్యాదులు చేయొచ్చు. ప్రభుత్వం అమలుచేసే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అర్హతలు, లబ్ధి గురించి వాట్సప్ నెంబర్ కు మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు.రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సాప్‌లో తెలుసుకోవచ్చు. మీకు కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, టికెట్లు, వసతి సహా అన్ని బుక్ చేసుకోవచ్చు. విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులను అధికారిక వాట్సాప్ ద్వారా చెల్లించవచ్చు. అలాగే ట్రేడ్ లైసెన్సులు పొందవచ్చు. దేవాలయాల్లో దర్శన టికెట్లు, వసతి బుకింగ్, విరాళాలు పంపడం చేయవచ్చు. అదే విధంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ రికార్డుల యాక్సెస్, వివిధ సర్టిఫికెట్లు వాట్సాప్ ద్వారా పొందవచ్చు."దేవదాయ, ఇంధనం, ఏపీఎస్ఆర్టీసీ, రెవెన్యూ, అన్న క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖలకు సంబంధించిన 161 ప్రభుత్వ సేవలు రేపటి నుంచి వాట్సాప్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.



## సీఎంఆర్ ధాన్యం నిల్వకు ఆరేపల్లి గోదాం

**వేద న్యూస్, శాయంపేట:**

సీఎంఆర్ ధాన్యం నిల్వకు పరకాల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని శాయంపేట మండలంలోని ఆరేపల్లి గ్రామంలో ఉన్న గోదాంలో వినియోగిస్తామని జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాములు అన్నారు. అనంతరం పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి గోదాం నిలువను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. సివిల్ సప్లై మేనేజర్ రాములు మాట్లాడుతూ భూపాలపల్లిలో గోదాంలు అందుబాటులో లేనందున ఐదువేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ఆరెపల్లి గోదాంలో సీఎంఆర్ ధాన్యాన్ని నిల్వ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాకు ఇక్కడ నుండే సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని అలాగే కమిషనర్ ఆదేశానుసారం ఇతర ప్రాంతాలకు కూడా రవాణా చేస్తామని అన్నారు. అనంతరం ఏఎంసి చైర్మన్ రాజిరెడ్డి, వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ హమాలీలకు నిలువలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జీవన్ కుమార్. అసోసియేషన్ నాయకులు. ఏం సి డైరెక్టర్ బొమ్మ కంటి రుద్రమదేవి పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**వేద న్యూస్, కమలాపూర్ :**



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూనిపర్తి సబ్ స్టేషన్ పరిధిలో గల అంబాల, శ్రీరాములపల్లి, గూనిపర్తి, మాదన్నపేట గ్రామాలకు ఆదివారం (నేడు) ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ కె రాములు ఓ ప్రకటనలో తెలిపారు. 33 కెవి లైన్ మెయింటెనెన్స్ కారణంగా విద్యుత్ సరఫరాకు తాత్కాలికంగా కొన్ని గంటలపాటు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు అందుకు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.



## కందుగులలో ఘనంగా మార్కండేయ జయంతి

**వేద న్యూస్, కరీంనగర్:**

హుజూరాబాద్ మండలం కందుగుల గ్రామ మార్కండేయ దేవాలయంలో భక్త మార్కండేయ జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. శనివారం వేకువ జామునే వేద బ్రాహ్మణులచే అభిషేక కార్యక్రమాలు టెంపుల్‌లో మొదలయ్యాయి. అనంతరం నవగ్రహ పూజ, పంచోపచార పూజ, హోమ కార్యక్రమాలు చేపట్టారు. మధ్యాహ్న సమయములో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, భక్తులతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తన హాజరై అన్నప్రసాదం స్వీకరించారు. ఈ ఆధ్మాత్మిక కార్యక్రమాలకు భక్తులు, గ్రామప్రజలు అధికసంఖ్యలో పాల్గొని.. విజయవంతం చేశారు. శనివారం సాయంత్ర సమయాన మార్కండేయ శోభ యాత్ర గ్రామమంతా వైభవోపేతంగా జరిగింది. గ్రామ ప్రజలందరూ, మహిళలు, చిన్నారులు మంగళ హారతులతో కొబ్బరికాయలతో స్వామివారికి ఘన స్వాగతం పలికారు. ఈ డివోషనల్ ప్రోగ్రామ్స్‌ను ఆలయ చైర్మన్ అక్కేపల్లి జనార్ధన్, ఇప్పలపల్లి రాజమౌళి, తలకొక్కుల వెంకటస్వామి, ఇప్పలపల్లి శ్రీనివాస్, కుస్మా రవి, అక్కేపల్లి దుర్గయ్య, యువకులు ప్రదీప్, శ్రీకాంత్, అరవింద్, అనిల్, శివ, రామకృష్ణ, వెంకటేశ్ తదితరులు చేపట్టారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో వాకర్స్ అసోసియేషన్ సహకారంతో ప్రతినెల క్రమం తప్పకుండా మొదటి తారీఖున మిర్యాలగూడలోని ప్రముఖ వైద్యులచే మధుమేహం బిపి థైరాయిడ్ మొదలగు ఉచిత పరీక్షలతో పాటు విలువైన వైద్య సలహాల ను అందిస్తున్నామని దీనిని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని సామాజిక కార్యకర్త డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ వైద్యులు డాక్టర్ జాడీ రాజు మాట్లాడుతూ జీవన ప్రమాణాలను మెరుగైన ఆహారపు అలవాట్ల ద్వారా మెరుగు పరుచుకోవాలని, మనం గడిపే యాంత్రిక జీవనంలో శారీరక శ్రమతో పాటు ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడం ద్వారా జీవన ప్రమాణాలు పెంచుకోవచ్చని జనయేత్రి పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ నందు కళాశాల వాకర్స్ అసోసియేషన్ సహకారంతో జనయేత్రి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. సీనియర్ వైద్యులు సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు మాట్లాడుతూ ప్రతినిత్యం శారీరక శ్రమతో పాటు ఆహారపు అలవాట్లలో మార్పు జీవన ప్రమాణాన్ని పెంచుకోవడానికి వీలువడుతుందని అన్నారు. ప్రతినిత్యం ఒక గంట సేపు వ్యాయామం చేయాలని, ఆహారం మితంగా తీసుకోవాలి అని అన్నారు.







# వీరన్న సేవలో రాంబాబు

- కొత్తకొండ వీరభద్రస్వామి వారి సన్నిధిలో ముఖ్య అర్చకుడిగా సేవలు
- స్వామి వారి కార్యక్రమాలు.. అప్‌డేట్స్ ఎప్పటికప్పుడు భక్తులకు చేరవేత
- డిజిటల్‌గా ఫుల్ యాక్టివ్.. నిత్యం సోషల్ మీడియాలో అధ్యాత్మిక పోస్టులు
- భక్తి భావనను పెంపొందించడంలో తన వంతుగా మొగిలిపాలెం రాంబాబు కీలక పాత్ర

**వేద న్యూస్, వరంగల్/కొత్తకొండ:**

ఉత్తర తెలంగాణలో సుప్రసిద్ధ దేవాలయం కొత్తకొండ వీరభద్రస్వామి వారి ఆలయానికి సంబంధించిన విశేషాలను ఎప్పటికప్పుడు తాజాగా అందించడంతో పాటు.. ఆధ్యాత్మిక విషయాలను సమాజానికి చేరవేయడంలో ఆయన ముందుంటారు. అయితే, పాతకాలం మాదిరిగా గుడిలోకి వచ్చే భక్తులకు మాత్రమే కాకుండా.. నేటి తరం యువతీ యువకులకు అర్థమయ్యేలా డిజిటల్ వరల్డ్(e-తరం) ఎలక్ట్రానిక్ వాట్సాప్ యుగంలో అప్‌టుడేట్ అప్‌డేట్స్ ఇస్తుంటారు సదరు వేద పండితుడు. ధర్మం, మోక్షంతో పాటు వేదం, దైవ చింతన, భక్తి భావన వంటి విషయాలపై మార్గదర్శనం చేసేలా విషయాలు, అభిప్రాయాలను వ్యక్తపరుస్తుంటారు. ఇంతకీ ఆయనెవరంటే.. కొత్తకొండ వీరభద్రస్వామి వారి దేవస్థాన ముఖ్య అర్చకుడు మొగిలిపాలెం రాంబాబు..

### డిజిటల్ అయ్యగారు

ఏటా సంక్రాంతి సందర్భంగా అత్యంత వైభవోపేతంగా జరిగే కొత్తకొండ వీరన్న జాతరకు సంబంధించిన సమాచారాన్ని క్షణాల్లో డిజిటల్‌గా అర్చకుడు రాంబాబు చేరవేస్తుంటారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు స్వామి వారి ఉత్సవాలు, కల్యాణం, అగ్నిగుండాలతో పాటు ఇతర అన్ని కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తుంటారు. ఇందుకు అర్చకుడు రాంబాబు స్వయంగా వాట్సాప్ గ్రూపు క్రియేట్ చేసి మరీ.. ఒకే చోట అందిస్తుండటం సమాచారాన్ని డీటెయిల్డ్‌గా ఇస్తుండటం విశేషమనే చెప్పొచ్చు. ఇక జాతరకు సంబంధించిన కార్యక్రమాల విషయంలో ఆలయ కార్యనిర్వహణాధికారితో పాటు సహచర అర్చకులు, ఆలయ సిబ్బందితో పాటు ఇతర శాఖల వారు, పోలీసు వారు, అందరినీ సమన్వయపరుస్తూ.. అందరి గురించి సందర్భోచితంగా ప్రస్తావిస్తూ.. వారి సేవలను ప్రశంసించడం అర్చకుడు మొగిలిపాలెం రాంబాబు వారి ప్రత్యేకతని పేర్కొనవచ్చు. ప్రముఖులను జాతరకు ఆహ్వానించడంలోనూ ఆయన ముందుంటారు. కొత్తకొండ వీరన్న జాతరను విజయవంతం చేయడంలో తన వంతు పాత్రను రాంబాబు శక్తివంచన లేకుండా పోషిస్తారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

### భక్తులకు వేదాశీర్వచనాలు

కొత్తకొండ వీరభద్రస్వామి సమేత భద్రకాళి దేవి దేవస్థాన స్థలపురాణం, పుణ్యక్షేత్ర చరిత్ర, విశేషాలను అర్చకులు రాంబాబు భక్తులకు సవివరంగా తెలియజేస్తూ.. స్వామి వారి మహత్యాన్ని కండ్లకు కట్టినట్టుగా వివరిస్తుంటారు. సమాజంలో శాంతి భక్తిభావన వర్ధిల్లినపుడు కలుగుతుందని బోధిస్తూ.. భక్తి, ధర్మం, మోక్షంతో పాటు వైదిక కార్యక్రమాలకు సంబంధించి భక్తులకు దిశానిర్దేశం చేస్తుంటారు. నేటి వాట్సాప్ యుగంలో అందరికీ అర్థమయ్యే రీతిలో స్పష్టమైన ఉచ్ఛరణతో కొత్తకొండ వీరభద్రస్వామి వారి మహత్యంతో పాటు ఆధ్యాత్మికతను ప్రబోధిస్తుండటం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వేద ఆశీర్వచనాలను కొత్తకొండ వీరభద్ర స్వామి వారి తరపున అర్చకులు రాంబాబు అందిస్తున్నట్టుగా తాము భావిస్తున్నామని కొందరు భక్తులు అభిప్రాయపడుతున్నారు.

## లక్షల డప్పులు,వేల గొంతుకల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**వేద న్యూస్, శాయంపేట :**



ఎమ్మార్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ నేతృత్వంలో అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతోందని ఎమ్మార్పీఎస్ మండల స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముఖేష్ మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి భాస్కర్ మాదిగ ఆధ్వర్యంలో లక్షల డప్పులు, వేల గొంతుకల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖేష్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 ఏండ్ల కాలంలో ఎంతోమంది అనగారిణ బడుగు బలహీన వర్గాలకు ఆరోగ్యశ్రీ, ఒంటరి మహిళ, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ సౌకర్యం వస్తుందంటే కేవలం కృష్ణ మాదిగ 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటంతోనే సాధ్యమైందని వెల్లడించారు. మాదిగ ఉపకులాల వర్గీకరణకు సుప్రీంకోర్టు అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశంలో ఎవ్వరూ వర్గీకరణ చేయకముందే ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పి వర్గీకరణ చేయకుండా మాలలకు అనుగుణంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తున్న సందర్భంగా ఈనెల 7న హైదరాబాద్ లో జరగబోయే లక్ష డప్పులు, వేల కొంతుకల మాదిగల మహాయుధ భేరిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం వెంకటేష్ మాదిగ, అరికెల్ల దేవయ్య మాదిగ, మారెపల్లి నందం ,హరికెళ్ల ప్రసాద్, పసుల ప్రవీణ్ కుమార్, దైనంపల్లి పాపయ్య, మారపల్లి మోహన్, రంగు బాబు, తల్లి దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు గజ్జి శంకర్, సుభాష్, మాదిగలు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న మాదిగల ఆవేదన ప్రపంచానికి చూపిస్తాం..

- మంద కుమార్ మాదిగ

**వేద న్యూస్, హన్మకొండ:**




మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరుగు లక్షల డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శనతో ఎస్సీల వర్గీకరణ చేయకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వనికి మరియు ప్రపంచానికి మాదిగల ఆవేదన తెలిసేలా చేస్తామని ఎంఎస్పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ అన్నారు. శనివారం అంబేద్కర్ కూడలిలో ఫిబ్రవరి 7న జరుగు లక్షల డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెస్ పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ హాజరై ఆగస్టు ఒకటిన ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి ఐదు నెలలు గడుస్తున్నా నిమ్మకు నీరెత్తినట్టు మాలలకు తలొగ్గి వర్గీకరణ చేయకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్నాడని మండి పడ్డారు. దీన్ని వ్యతిరేకిస్తూ ఎస్సీల వర్గీకరణ చేయకుంటే రాబోయే రోజుల లో కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగల ఆవేదన ఏంటో చూపిస్తామని ఆయన అన్నారు ఫిబ్రవరి 7 లోగా వర్గీకరణ అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాదిగలు మరో పోరాటానికి సిద్ధమవుతారని హెచ్చరించారు. వర్గీకరణ అమలు కోసం మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న మాదిగల సాంస్కృతిక ఆయుధమైన డప్పు ప్రదర్శనతో తమ ఆవేదన ఆగ్రహం ఏంటో ప్రభుత్వానికి తెలిసేలా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి,ఎంవైఎస్, నాయకులు పాల్గొన్నారు.

## వరంగల్ డీఈవో పాఠశాలల ఆకస్మిక తనిఖీ

**వేద న్యూస్, వరంగల్:**

వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్ శనివారం వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండలం లోని పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా మండలంలోని నారక్కపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉదయం ప్రార్థన సమయానికే హాజరై పాఠశాల రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. రానున్న పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు హితబోధ చేశారు. అక్కడి నుంచి రుద్రగూడెం పాఠశాలలో, మధ్యాహ్నం శనిగరం పాఠశాలకు చేరుకుని రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఈ తనిఖీలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డీఈవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. డీఈవో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారనే విషయం మండ లంలోని ఇతర పాఠశాలల్లో సమచారం లేకపోవడం గమనార్హం.



శనిగరం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073